## ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలి



**ఉదయగిరి, మే31, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి విద్యా వనరుల కేంద్రంలో శనివారం ఎంఈఓ-2 తోట శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కోసం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్లు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ క్రమంలో ఆయా పాఠశాలకు వచ్చిన కిట్లు నాణ్యత ప్రమాణాలను ఉదయగిరి ఎంఈఓ -2 తోట శ్రీనివాసులు పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైనవి అందజేస్తున్నారని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు.

## పేదలకు రేషన్ సరిగా అందకపోతే కఠిన చర్యలు తప్పవు



**తోటపల్లిగూడూరు, మే31, ప్రభాతవార్త :** పేద ప్రజలకు అందవలసిన రేషన్ సరుకులు సరిగా అందకపోతే ఏ మాత్రం చిన్న రిమార్కు వచ్చిన ఆ డీలర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రేషన్ షాపు డీలర్లను హెచ్చరించారు. శనివారం రూరల్ మండలం అల్లీపురంలోని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నివాసంలో తోటపల్లిగూడూరు మండలం లోని 41 మంది రేషన్ షాపు డీలర్లు ఆయనను కలిసి ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్చాలు అందించి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంటింటికి వెళ్లి రేషన్ ఇచ్చేందుకు వాహనాలను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వారు చేసిన సర్వేలో గత ప్రభుత్వం రేషన్ షాపు వాహనాలు సరిగా ప్రజలకు రేషన్ అందించకుండా వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని గ్రహించి గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాలను తొలగించి పాత పద్దతిలోనే రేషన్ షాపు డీలర్లు ఇంటి వద్దనే ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు శనివారం మండలంలోని 47 మంది రేషన్ షాపు డీలర్లు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని కలిసి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు ఈ ప్రభుత్వంలో జరగడానికి వీలులేదని మీకు అందరికి ఇళ్లలోనే రేషన్ ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం అప్పు చేసిందని, ఆ బాధ్యతను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు అందుబాటులో ఉండి సరుకులు సజావుగా అందించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన రేషన్ షాపు డీలర్లకు సూచించారు. అలాగే ప్రభుత్వం అందించే పథకాలను కూడా ఒక పక్కనే ప్రజలకు గుర్తు చేస్తూ ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సరుకులను ఏ ఒక్కటి మిస్ అవ్వకుండా ప్రజల వద్దకు చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన రేషన్ షాపు డీలర్లకు సూచించారు. రేషన్ షాపు డీలర్లు అంటే ప్రభుత్వంలో ఒక భాగమైనవి మీరు కూడా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు పథకాలు ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేస్తూ ఉండాలని డీలర్లకు తెలిపారు. ఏ చిన్న పొరపాటు జరిగిన ప్రభుత్వంపై పడుతుందని ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అలాంటి తప్పులు చేయకుండా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆయన సూచన చేశారు. ముఖ్యంగా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఏ టైంలో ప్రజలు వచ్చినా వారికి రేషన్ సరుకులు ఇవ్వాల్సిన బాధ్యత మీ మీద ఉంటుందని అది గుర్తు చేసుకుని ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నాపూరు వెంకయ్య, మన్యం జితేంద్ర, తేళ్మేటి విజయ్ కుమార్, రామలింగయ్య, మాచర్లవారిపాలెం డీలర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందుగానే సామాజిక పెన్షన్లు పంపిణి



**చేజర్ల మే 31 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ నగదు పంపిణి తోపాటు ఒకటో తేది ఆదివారం రావడంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్ పంపిణి చేయడంతో లబ్దిదారులలో ఆనందం కనిపిస్తుందని టిడిపి మండలాధ్యక్షులు షేక్.సిరాజ్‌ద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా చేజర్లలో ఎన్‌టిఆర్ సామాజిక భద్రతా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో శనివారం కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు వృద్దులకు 4 వేల రూపాయాలు,వికలాంగులకు 6 వేలు కిడ్నీ వ్యాధిస్తులకు 10 వేల రూపాయాలు నగదు వారి ఇంటి వద్దకే వెళ్ళి పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు.రాష్ట్రా దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనల మేరకు పిన్షన్ల పంపిణి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు అన్ని గ్రామాలలో పాల్గొని పెన్షన్లు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. సంక్షేమపథకాలు, అభివృద్దిని రెండు ఏకతాటిపై తీసుకొని వెళ్లి మండల అభివృద్దికి ఎంతో దోహదపడుతున్న మంత్రి ఆనంను ఆయన ప్రశంసించారు. త్వరలో నూతన పెన్షన్లు మండలానికి కొన్ని రానున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి, రావి పెంచలరెడ్డి,గడ్డం నరసారెడ్డి, బిజెపినాయకులు మండల అద్యక్షులు గుండాల విజయ్‌బాస్కర్‌రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కృష్ణయ్య, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రేషన్ డీలర్ల ద్వారా సరుకుల పంపిణీ

- వృద్దులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్
- పూర్తి పారదర్శకంగా సరుకులను అందిస్తాం
- గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం
- వివరాలను వెల్లడించిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి



**నెల్లూరు, మే31, ప్రభాతవార్త-వైద్యం :** ప్రజా పంపిణీ వ్యవస్థలో కీలకమైన నిత్యవసర వస్తువుల పంపిణీలో ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి మార్పులకు శ్రీకారం చుట్టిందని, సరుకులు అందించే క్రమంలో గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతో ఎండీయు వాహనాల ద్వారా పంపిణీ రద్దు చేసి రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామని రాష్ట్ర పౌసరసరఫరాల శాఖ డైరక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని హరినాథ్‌పురం నందు వేమిరెడ్డి కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. జూన్ 1 నుంచి సరుకుల పంపిణీ ఆయా రేషన్ డీలర్ల ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అలాగే సాయంత్రం 4గంటల నుండి 6 గంటల వరకు చౌక దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. నిత్యవసర సరుకులను చౌక దుకాణాలలో పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అందుకు సంబంధించి దుకాణాల్లో సరుకుల నిల్వల వివరాలను నోటీసు బోర్డు ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు చేపట్టామన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వృద్దులకు అలాగే అర్హులైన దివ్యాంగులకు ఇంటి వద్దకే సరుకులను అందిస్తున్నామన్నారు. ప్రతి కార్డుదారులకు ఖచ్చితమైన తూకంతో సరుకుల పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా 38 మండలాల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు మార్పులు చేర్పులకు సంబంధించి 41,670 మంది దరఖాస్తు చేసుకున్నారని, 21 రోజుల్లో ఆయా సమస్యలను పరిష్కరించి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఈనెల 7వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని వెల్లడించారు. పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తనిఖీలు నిర్వహించి చౌక దుకాణాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఎండీయు వాహనాలను తీసుకొచ్చి సరుకుల పంపిణీ చేయడంలో అవకతవకలకు పాల్పడిందని, పేద ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒకటో తేదీ నుండి 15వ తేదీ లోపల ఏ రోజైనా కార్డు దారులు చౌక దుకాణాల్లో సరుకులు పొందవచ్చని పట్టాభి వెల్లడించారు. చౌక దుకాణాల్లో ఎటువంటి అవకతవకలు జరిగిన అక్కడికక్కడే డీలర్ లైసెన్సును ప్రభుత్వం రద్దు చేస్తుందని, పట్టాభిరామిరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా అనేక నూతన సంస్కరణలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా పేదలకు ఫించన్లను రూ.4వేలకు పెంచడం, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లను తిరిగి పునరుద్దరించడం, చెత్త పన్ను రద్దు, గంజాయి అమ్మకాలకు అడ్డుకట్ట వేయడమే కాకుండా గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్‌లపై ఉక్కుపాదం మోపామన్నారు. రాష్ట్రంలో రోడ్లన్నీ బాగుపడ్డాయన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో సీఎంఆర్ ద్వారా 1000 టన్నులు కొనుగోలు చేసి రూ.200 కోట్లు ఆయా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. త్వరలో తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి విద్యార్ధికి రూ.15వేలు చొప్పున అందించనున్నారని అలాగే ఆగష్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తదితరులు కృషి చేస్తున్నారన్నారు.

## విద్యార్థులకు ఫ్యూచర్‌క్యాంపుగా సమ్మర్‌క్యాంప్



**కావలిరూరల్, మే31 ప్రభాతవార్త :** కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంపు శనివారంతో ముగియడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సుప్రజ, సుబ్రహ్మణ్యంలు మాట్లాడారు. ఇది మా పిల్లలకు సమ్మర్‌క్యాంపుగా కాకుండా ఫ్యూచర్‌క్యాంపుగా ఉపయోగపడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పర్యావరణాన్ని సంరక్షించవలసిన బాధ్యతను అందరికి గుర్తుచేస్తూ సింగర్ రామచంద్రయ్య రాసిన పాట "కలుషితమవుతున్నది అమ్మా, మన అమ్మ అవని" అనే పాటను రాగయుక్తంగాపాడి ఆహుతులను అలరించడం జరిగింది. విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీషు, డ్రాయింగ్, హిందీ మరియు ఆటపాటల్లో చాలా బాగా రాణించారని ఇంతటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పాటు అందించిన కలయిక విజ్ఞానకేంద్రస్థాపకులు ఇలింద్ర లావణ్య, గట్టుపల్లి రాంప్రసాద్‌లకు వారితోపాటు ప్రతికార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్న విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలికొండ శారదలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు విద్యార్థుల తల్లిదండ్రులు తెలియచేశారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు బహుమతులు అందచేయడం జరిగింది. విద్యను వృత్తిగా భావిస్తున్న ఈ రోజుల్లో ఉచితంగా చిన్నారులకు శిక్షణనిచ్చి వారి భవిష్యత్తుకు బంగారుబాటలు వేసిన ఇంగ్లీషు టీచరు శారదకు, హిందీటీచర్ కిరణ్‌కుమార్‌కు, డ్రాయింగ్ టీచర్ రజనీకాంత్, మ్యూజిక్ టీచర్ రామచంద్రయ్యకు, సహాయసహకారాలు అందించిన రిటైర్ట్ ఫారెస్ట్‌రేంజర్ సింగయ్యకు, రిటైర్ట్ హెచ్ఎం సాయిరాంకు, ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా లావణ్య, రాంప్రసాద్‌లు మెమెంటోలు అందచేసి కృతజ్ఞతలు తెలియచేశారు. సమ్మర్‌క్యాంపును ముగించే ఉద్దేశం లేదని విద్యార్థుల ఫ్యూచర్‌క్యాంపుగా దీనిని కొనసాగిస్తామని జూన్ 1వ తేదీనుంచి ప్రతి ఆదివారం ఉదయం పది గంటలనుండి 12 గంటలవరకు సింగర్ రామచంద్రయ్య ఉచితంగా సంగీతం నేర్పిస్తారని పిల్లలు, పెద్దలు వచ్చి నేర్చుకోవాలని నిర్వాహకులు తెలియచేశారు.

## రేబాలలో వ్యవసాయ మోటర్లు చోరి
## అనుమానస్పదంగా కొంతమంది పోలీసుల అదుపులో

**బుచ్చి మే 31 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో ఇటీవల వ్యవసాయ మోటార్లు పెద్దఎత్తున చోరికి గురౌతున్నట్లు రైతులు తెలిపారు. అయితే శనివారం అదే గ్రామానికి చెందిన కొంతమందిని పోలీసులు అనుమానవచ్చి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. వ్యవసాయ మోటర్లు దొంగతనాలు చేసి రేబాల గ్రామంలో రైతులు హడలి పోతున్నారు.ఈ విషయాన్ని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి కూడా తీసుకొని వెళ్లేందుకు రేబాల రైతులు సిద్దమైతున్నారు. పోలీసులు ఈవిషయపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## దువ్వూరులో వ్యవసాయ మోటార్లు అపహరణ



**సంగం మే 31 ప్రభాతవార్త :** సంగం మండలంలోని దువ్వూరు గ్రామంలోని కాపరమాన్యంలో అర్ధరాత్రి వ్యవసాయ పొలంలో రెండు విద్యుత్ మోటార్లు, ఒక ట్రాక్టర్ బ్యాటరీ చోరికి గురైంది. రైతులు ఈవిషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విలువైన మోటార్లు అపహరణకు గురి కావడంతో రైతులు లబోదిబో మంటున్నారు.

## పాలస్తీనాపై ఇజ్రాయేల్ చేస్తున్న దాడులు ఆపాలి



**కావలిరూరల్, మే31 ప్రభాతవార్త :** పాలస్తీనాపై అమెరికా మద్దతుతో ఇజ్రాయేల్ చేసే దాడులను ఆపాలని ఉపాధ్యాయ పత్రికాసంపాదక వర్గసభ్యులు గురునాథశర్మ, ముస్లిం జెఎసి నాయకులు ముఫ్తి ఖలీల్‌అహ్మద్, మౌలానా గులామ్‌రసూల్, అబూసులేమాన్, మౌలానారషీద్, ఎఐఎఫ్‌టియు(న్యూ) నాయకులు ఎల్.లక్ష్మిరెడ్డిలు తెలియచేశారు. కావలి శ్రీసాయి డిగ్రీకళాశాలలో శనివారం రైతుకూలీసంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయకార్యదర్శి జి.సునీత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాలస్తీనా ముఖచిత్రం, ఆంధ్రప్రదేశ్ రైతుకూలీసంఘం ప్రచురించిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ పుస్తకాన్ని ఎపిటిఎఫ్ మాజీ పట్టణ నాయకులు, రిటైర్డ్ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు పుస్తక ఆవిష్కరణ చేశారు. స్త్రీవిముక్తి సంఘటన జిల్లా కార్యవర్గసభ్యురాలు ఎల్.శ్యామల వక్తలను వేదికపైకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. ఇజ్రాయేలు అమెరికా మద్దతుతో పాలస్తీనా జాతి హనన కార్యక్రమాన్ని సాగిస్తుందని మధ్య ప్రాచన్యంతో చమురు వనరులకోసం, సూయజ్ కాలువమీద పెత్తనంకోసం అమెరికా ఇజ్రాయేలును అరబ్‌దేశాలపై యుద్దానికి దింపుతుందని తెలియచేశారు. అమెరికా ప్రపంచ దేశాలమధ్య యుద్ధంను ప్రోత్సహిస్తూ ఆయుధాలను అమ్ముకుంటుందని తెలియచేశారు. ప్రపంచ శాంతికి ప్రపంచంలోని ప్రజలందరూ పాటుపడాలని ఐక్యరాజ్యసమితిని అమెరికా తమ కీలుబొమ్మగా మార్చుకుందని తెలియచేశారు. అమెరికా సామ్రాజ్యవాదంపై ప్రపంచ ప్రజలంతా పోరాడాలని తెలియచేశారు. భారతప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక జాత్యాహంకార ఇజ్రాయేల్‌కు అనుకూలంగా వ్యవహరిస్తుందని తెలియచేశారు. పాలస్తీనా శరణార్థులకు పంపిస్తున్న ఆహారపదార్థాల ట్రక్కులను వెళ్లనివ్వకుండా ఇజ్రాయేల్ అడ్డుకుంటూ పాలస్తీనా శరణార్థులను ఆకలిచావులకు గురిచేస్తుందని తెలియచేశారు. జాత్యాహంకార ఇజ్రయేల్ పాలస్తీనాకు మాత్రమే ముప్పుకాదని, ప్రపంచం మొత్తం ప్రజలకు అందరికి ముప్పు అని పాలస్తీనాకు ప్రపంచ ప్రజలంతా సంఘీభావం తెలియచేశాలని తెలియచేశారు.

## ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
## - పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కందుకూరు, మే31, ప్రభాతవార్త :** వేలటివారి పాలెం మండలం చుండి పంచాయతీలోని కాకర్ల పాలెం గ్రామంలో శనివారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెన్షన్ లబ్దిదారులకు ఇళ్లకు వెళ్లి స్వయంగా పెన్షన్ అంద జేశారు. మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చటానికి కూటమి ప్రభుత్వం సిద్దంగా ఉందని త్వరలో విద్యార్థులకు ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి జూన్ 12న తల్లికి వందనం పథకం, అన్నదాత సుఖీభవ ఆగష్టు 15న మహిళలకు ఉచిత బస్సు పథకం వంటి పథకాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటించారని తెలియజేశారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం, రూ.5లకే అన్నా క్యాంటీన్‌లో భోజనం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలుపరుస్తుందని, నిరుద్యోగుల కోసం మోగా డీఎస్సీని కూటమి ప్రభుత్వ నిర్వహిస్తుందని ఎమ్మెల్యే తెలియజేశారు.వలేటివారిపాలెం మండల ఎంపీడీఓ నరేంద్రవర్మ, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, కాకుమాని హర్ష, గ్రామ పార్టీ నాయకులు నల్లబోతుల కొండలరావు, హరికృష్ణ, లక్ష్మీ, బ్రహ్మయ్య, రమణయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వైసిపి రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీగా అవినాష్



**బుచ్చి మే 31 ప్రభాతవార్త :** వైసిపి రాష్ట్ర యువజన విభాగం నూతన కమీటిలో బుచ్చిరెడ్డి పాలెంకి చెందిన కడివేటి అవినాష్‌రెడ్డికి చోటు దక్కింది. అవినాష్‌రెడ్డిని యువజన విభాగం సెక్రటరీగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అవినాష్‌రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని కలిసి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పార్టీని బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుం డా కృషి చేస్తానని అన్నారు.

## బుచ్చి నగర పంచాయితీలో రోడ్లన్ని ధ్వంసం
## నానా అవస్థలు పడుతున్న ప్రజలు





**బుచ్చి మే 31 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో కొత్త పైపులైన్ల కోసం ప్రతి వీధిలో తవ్వకాలు చేస్తున్నారు.సిమెంట్ రోడ్లన్ని పూర్తి స్థాయిలో ధ్వంసం అయిపోయి. పైపులకోసం మట్టి తీసిన వారు రోడ్డులో ఇష్టాను సారంగా రాళ్ళు మటి వేయడంతో ప్రజలు రాత్రి వేళ్ళలో తట్టుకొని పడి పోతున్నారు.ఒక విద్యార్థులు పాఠశాలకు సైకిళ్ళ మీద వెళుతు పడిపోతున్నారు. ముందే వర్షాలు కురుస్తున్నాయి.దానికి తోడు రోడ్లన్ని తవ్వేసి ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబందిత కాంట్రాక్టర్లు మాత్రం ఈ పైపులలో నీళ్ళు వదిలిన తరువాతే రోడ్లని బాగు చేస్తామని చెబుతుండడంతో నగర వాసులు ఆందోళన చెందుతున్నారు. పూర్తి స్థాయిలో పైపులు వేసేది ఎప్పుడు? రోడ్లు బాగు చేసేదిఎప్పుడు అప్పటి వరకు ఇంతేనా అంటు నగర ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఒక్కసారి పైపులైన్లకోసం తవ్విన రోడ్డు పరిశీలించాలని నగర ప్రజలు కోరుతున్నారు.

## లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన విఆర్ఓ



**అనుమసముద్రంపేట, మే 31, ప్రభాతవార్త :** ఏఎస్‌పేట మండలం జమ్మవరం విఆర్ఓ బి.గంగాధర్ గ్రామానికి చెందిన అశోక్‌కుమార్ అనే రైతు నుంచి పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇప్పిసా _నని 15 వేలు రూపాయలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండలం లోని కాకర్లపాడు గ్రామానికి చెందిన అశోక్ కుమార్ అనే రైతుకు ముటేషన్ చేయిస్తానని విఆర్ఓ 15వేలు లంచం అడగ్గా సదరు రైతు జిల్లా ఎసిబి అధికారులను ఆశ్రయించాడు. ఎసి బి డియస్పీ శిరీష ఆధ్వర్యంలో శనివారం పక్కా ప్రణాళికతో లంచం తీసుకుంటుండగా విఆర్ఓను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.జమ్మవరం సచివాలయంలో ఎసిబి డియ స్పీ శిరీష, సిఐల ఆధ్వర్యంలో విఆర్ఓను విచారిం చారు. ఈ సంఘటనపై తహసిల్దార్ శ్రీరామకృష్ణ స్టేట్ మెంట్‌ను ఎసిబి అధికారులు రికార్డు చేశారు. అనం తరం డియస్పీ శిరీష మాటాల్డుతూ ఈనెల 21న కాకర్లపాడు గ్రామ రైతు అశోక్‌కుమార్‌కు 1-78ఎకరాల పొలానికి పట్టాదారు పాస్‌పుస్తకాలు చేయిస్తానని విఆర్ఓ గంగాధర్ లంచంఅడగడంతో రైతు తమను ఆశ్రయిం చారన్నారు. పట్టుబడ్డ విఆర్ఓను విచారణ అనంతరం రిమాండ్‌కు తరలిస్తామని డియస్పీ తెలిపారు. ఎసిబి అధికారులు దాడి చేయడంతో ఒక్కసారిగా రెవెన్యూ సిబ్బంది ఉలిక్కిపడ్డారు. వేలరూపాయలు ప్రభుత్వం జీతాలు అందిస్తున్నా అధికారులు ఇలా అడ్డదారులు తొక్కడంపై

## నెల్లూరు టౌన్ ప్లానింగ్ అధికారులతో
### మంత్రి నారాయణ సమీక్ష సమావేశం



**నెల్లూరు కార్పొరేషన్,మే 31 ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శనివారం రాత్రి కార్పొరేషన్ లోని కమాండ్ కంట్రోల్ హాల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు బిల్డింగ్ అప్రూవల్ లేఅవుట్ పర్మిషన్లపై పలు సూచనలు సలహాలు చేశారు.అన్ని డాక్యుమెంట్లు ఉండి అనుమతులు అడిగితే వెంటనే అప్రూవల్ చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా మంత్రి సూచించారు. పలు విషయాలపై అధికారులకు క్షుణ్ణంగా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014-19 లో ఆన్లైన్ సిస్టంను తానే తీసుకొచ్చాను అని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ఆన్లైన్ విధానాన్ని పునః ప్రారంభించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లాంగ్ పెండింగ్ ఉన్న కేసులు అన్నిటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. తద్వారా రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలో అర్బన్ ప్రాంతాల్లో బిల్డింగ్ ప్లానింగ్ గాని అప్రూవల్ లేఅవుట్ త్వరితగతంగా జరుగుతున్నాయన్నారు. అయితే అనుమతులు పొందిన వారు ప్రభుత్వం నిబంధనలు మేరకు కట్టుబడులు చేసుకోవాలని మంత్రి సూచించారు. పెండింగ్ ఉన్న వాటిపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఈరోజు పెండింగ్ ఉన్న వాటిల్లో 30 మందిని పిలిచి అందుకు సంబంధించి 16 సమస్యలను అక్కడకక్కడే పరిష్కరించి ఆర్డర్లు ఇచ్చామన్నారు, అదే విధంగా రెండు లేఔట్లకి పర్మిషన్లు ఇచ్చామని చెప్పారు. మొత్తంగా 22 మందికి షార్ట్ ఫాల్స్ ఉన్నవాటిల్ని పరిష్కరించడం జరిగిందన్నారు. గత సంవత్సరం నుంచి 213 అప్రూవల్ పెండింగ్లో ఉన్నాయని మంత్రి గుర్తు చేస్తారు. వాటన్నిటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన షార్ట్ ఫాల్స్ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు రాష్ట్రం పురోభివృద్ధి చెందాలంటే రియల్ ఎస్టేట్ రంగం పుంజుకోవాలని మంత్రి తెలిపారు. తద్వారా అన్ని రంగాల వారికి పనులు కలగడంతో పాటు రాష్ట్రం కొంతమేర అభివృద్ధి చెందుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. బిల్డింగ్ ప్లానింగ్ లో గాని లేఔట్ అప్రూవల్ లో గాని అనుమతుల విషయంలో ఎవరిని ఇబ్బంది పెట్టవద్దని మంత్రి ఖరాఖండీగా టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. ఈ క్రమంలో రానున్న బుధవారం లోపల మరికొన్ని వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ రాష్ట్ర అధికారులు , కమిషనర్ వై.ఓ నందన్ , నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి. డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణి

**బిట్రగుంట మే 31 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణిచేశారు. జూన్ ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ముందురోజే ప్రభుత్వ ఉత్తరువుల మేరకు ఈ పంపిణి చేశారు. శనివారం పెన్షన్ పొందనివారికి సోమవారం ఆయా సచివాలయంలలో సిబ్బంది అందజేస్తారని ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం చెప్పారు.

## 11న పద్మశాలి ప్రతిభా పురస్కారాల కార్యక్రమం



**అనుమసముద్రంపేట, మే 31, ప్రభాతవార్త :** 2024-25 విద్యాసంవత్సరంలో 10వ తరగతి పరిక్షల్లో 500 లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలును అందజేస్తామని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు బుధవరపు బాలాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ సోమా గోపాల్, జానపాటి రామసుబ్బయ్య, జొన్నాదుల వేణుగోపాలలయ్యలు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు నియోజకవర్గంలోని ఏఎస్‌పేట, సంగం, తలుపూరుపాడు, ఆత్మకూరు, రామస్వామిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 11వ తదేఈన నెల్లూరులోని డిజిపి కళ్యాణమండపంలో పద్మశాలి ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈమేరకు ఆయా గ్రామాల్లోని పద్మశాలీల బంధువుల ఇళ్ళకు వెళ్ళి కరపత్రాలను అందజేసి ప్రతిభా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వానించారు.10వ తరగతి పరిక్షల్లో 500లకు పైగా మార్కులు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు నెల్లూరులోని సిరి థియేటర్ ఎదురుగా ఉన్న లక్ష్మీ శ్రీనివాస డిజిటల్ ప్లాజా లో మార్కుల లిస్టు, కుల ధృవీకరణ పత్రాలను అందజేయాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని సంగం మండలం పద్మశాలి ప్రతినిధులు బొడిచర్ల రవి, మాగం గిరి, ఏఎస్‌పేటలో పద్మశాలి ప్రతినిధులు సోమల సంజీవయ్య, నారాయణ, రమేష్, తలుపూరుపాడు గ్రామ ప్రతినిధి పాల పెంచలయ్య, ఆత్మకూరు పట్టణంలోని పద్మశాలి ప్రతినిధి కోనం తిరుపతయ్య, రామస్వామిపల్లిలోని వద్ది వెంకటేశ్వర్లును కలిసి కరపత్రాలు ఇచ్చి కార్యక్రమానికి ఆహ్వానించామన్నారు. ఈకార్యక్రమంలో నెల్లూరుజిల్లా పద్మశాలి సంఘ ప్రతినిధులు బుధవరపు బాలాజీ, సోమా గోపాల్, జానపాటి రామసుబ్బయ్య, వేణుగోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబానికి ఆర్థికసాయం



**ఆత్మకూరు, మే31ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో దత్తత తీసుకున్న యడవల్లి గ్రామానికి చెందిన జ్ఞానమ్మ బంగారు కుటుంబానికి పడమటి నాయుడుపల్లి గ్రామానికి చెందిన సాహో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, నిష్‌బిట్ సాఫ్ట్‌వేర్ కంపెనీ అధినేత, మార్గదర్శి పడచల నాగేశ్వరరావ్ జీవనోపాధికోసం మేకలు కొనుగోలుకు లక్షరూపాయల నగదును ఆర్‌డిఓ బి.పావని సమక్షంలో అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా బంగారు కుటుంబంగా ఎంపిక చేయబడ్డ జ్ఞానమ్మ కుటుంబాన్ని తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో దత్తత తీసుకున్నానన్నారు. అందులో భాగంగా వారికి ఉపాది నిమిత్తం ఆర్థికసహాయాన్ని అందిస్తున్నామని వారి నలుగులు బిడ్డలకు చదువు చెప్పించే బాధ్యతను తానే టీసుకుంటున్నా నన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ పావని తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో డీలర్లు ప్రజలకు సరుకులు అందజేయాలి: తహసిల్దార్



**కొడవలూరు, మే 31, ప్రభాతవార్త :** మండలంలో ఉన్న రేషన్ నిర్వాహకులు తప్పనిసరిగా రేషన్ సరుకులు అందజేయాలని స్థానిక తహసిల్దార్ కె.స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి రేషన్ దుకాణాల వద్ద రేషన్ డీలర్లు బ్యానర్ ఏర్పాటు చేయాలని సూచించారు. డీలర్లు సమయపాలన కచ్చితంగా పాటించాలి రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. మండలంలో 65 సంవత్సరాలు నిండినవారికి 12 గంటల నుండి 4 గంటల వరకు వారి ఇంటికి వెళ్లి ఆన్లైన్ సదుపాయం సంప్రదించి సరుకులు అందజేయాలని తెలిపారు.

## ఎమ్మెల్యే సారధ్యంలో వేగవంతంగా పెన్షన్ పంపిణీ



**కొడవలూరు, మే 31 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పెన్షన్ అర్హులకు క్రమం తప్ప కుండా ఒకరోజు ముందునే పెన్షన్లు పంపిణీ చేయడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కె సాధ్య మని తెలుగుదేశం పార్టీ కొడవలూరు మండల రామా పురం గ్రామ యువ నాయకులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూ రు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు పెన్షన్లు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు, ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పలు పథకాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలియజేశారు. సమస్య ఉంది అంటే వెంటనే స్పందించే ఎమ్మెల్యే ఎవరంటే ఒకే ఒక్క మహిళ శాసనసభ్యురాలు ప్రశాంతి రెడ్డి అని వెల్లడించారు. ఆమె బాటలో నడుస్తామన్నారు. అంతకుముందు వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, పెన్షన్ల వేగవంతంగా సచివాలయం సిబ్బందితో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు వినయ్ పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి



**వింజమూరు, మే31, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలో ఎన్టీఆర్ హౌసింగ్ ద్వారా మంజూరైన ఇంటి నిర్మాణాలను వరికచన పూర్తి చేయాలని ఎంపీడీఓ కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మండలంలోని గుండె మడగల గ్రామంలో జరుగుతున్న ఇంటి నిర్మాణాలను హౌసింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గృహ నిర్మాణ లబ్దిదారులతో మాట్లాడుతూ వెంటనే నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న సహాయాన్ని కూడా సద్వినియోగపర్చుకోవాలని తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణాలు చేసుకున్న గృహ సముదాయాలకు పంచాయతీ నుండి శాశ్వత నీటి వసతి కల్పించాలని పంచాయతీ సిబ్బంది ఆదేశించారు. కావున గృహ నిర్మాణదారులు తమ సొంత ఇంటి కల నెరవేర్చేందుకు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ సిబ్బంది సందీప్ లబ్దిదారులు ఉన్నారు.

## విద్యార్థులకు స్క్రీనింగ్‌టెస్ట్ నిర్వహించిన మనరెడ్డి ఫౌండేషన్



**కావలిరూరల్, మే31 ప్రభాతవార్త :** మనరెడ్డి ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్‌వారి ఆధ్వర్యంలో నెల్లూరుజిల్లాలోని పదవత రగతి, ఇంటర్మీడియట్‌లలో ఉత్తీర్ణతపొంది ఉన్నత విద్యను అభ్యసించుటకు నిరుపేద రెడ్డి విద్యార్థులకు సుమారు వందమందికి కావలి కోఆపరేటివ్ కాలనీలోని శ్రీసాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాలనందు శనివారం స్క్రీనింగ్‌టెస్ట్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను విడుదలచేసి స్క్రీనింగ్‌టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరిట్ సాధించిన 5 మంది నిరుపేద విద్యార్థులకు 2025-2026 విద్యాసంవత్సరానికి ఆర్థికసహాయం చేయాలని మనరెడ్డి ఫౌండేషన్ నిర్ణయించడం జరిగింది. భవిష్యత్తులో ఆర్థికస్థోమతలేని నిరుపేదరెడ్డి విద్యార్థులను అన్నిప్రాంతాలలో ఆదుకోవాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మనరెడ్డి ఫౌండేషన్ సభ్యులు కూరపాటి కృష్ణారెడ్డి, బత్తిన ప్రభాకర్‌రెడ్డి, చిన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, ప్రకాశంజిల్లా సభ్యులు కృష్ణారెడ్డి, ప్రముఖ సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 31ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామివారికి అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కాంతాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేప ట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ వెంకటేశ్వర్లు, భక్తులు ఉన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన సదస్సు



**వింజమూరు, మే31, ప్రభాతవార్త :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం అవగాహన సదస్సును శనివారం వింజమూరులోని డాక్టర్ మాశిలామణి వైద్యశాల నందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రోగులను ఉద్దేశించి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యల గురించి తెలియజేశారు. అలాగే ఉదయగిరి ఆత్మకూరు కలిగిరి గుండెమడగల తదితర గ్రామాల్లో పొగాకు ఎక్కువగా పండిస్తున్నారు. ఈపొగాకు బ్యారెన్‌లలో క్యూరింగ్ చేసే సమయంలో ఆ వ్యక్తులకు చర్మ వ్యాధులు సంభవించే అవకాశం ఉంటుందన్నారు. అలాగే చుట్టలు, బీడీలు పాన్ పరాగులు కిల్లి నశింపొడి తదితర పదార్థాలన్నీ పొగాకుతోనే ఉత్పత్తి అవుతాయన్నారు. వీటిని వాడటం వల్ల దీర్ఘకాలిక వ్యాధులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు. పొగాకు వాడటం వల్ల వచ్చే వ్యాధులు నోటీ క్యాన్సర్ దంత క్యాన్సర్ నాలు క్యాన్సర్ ఊపిరి తిత్తుల క్యాన్సర్ గొంతు క్యాన్సర్ బ్రెస్ట్ క్యాన్సర్ గుండెపోటు తదితర వ్యాధులకు గురి కావాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటివి సంభవించినప్పుడు వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. కొన్ని ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో స్త్రీలు సైతం పొగాకు ఉత్పత్తులు తీసుకోవడం వల్ల పిల్లల పుట్టకపోవడం అబార్షన్ కావడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం స్లోగన్. ప్రకాశవంతమైన ఈ పొగాకు ఉత్పత్తుల వెనుక దాడి ఉన్న చీకటి రహస్యాలు తరిమేయాలి అనే అంశంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ నినాదాలు ఇచ్చిందన్నారు. ప్రజా ప్రతినిధులు ఈ అంశంపై తీవ్రంగా పరిగణించి పొగాకు ఉత్పత్తులను నిషేధించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తులపై పొగాకు వాడకం ప్రమాదకరమని ప్రకటనలు ఇస్తున్నారని వాటిని అమలు చేసే విషయంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. కనుక ప్రజా ప్రతినిధులు చిత్తశుద్ధితో ఈ అంశాలను పరిశీలించి తగినటువంటి చర్యలు తీసుకుని ఉత్పత్తులను నిషేధించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది రోగులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా సీతారామ కళ్యాణ మహోత్సవం



**వింజమూరు, మే31, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మరాజుచెరువు గ్రామంలో సీతారాముల తిరునాళ్ల మహో త్సవంలో భాగంగా శనివారం సీతారాముల కళ్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, చల్లా భాగ్యలక్ష్మీ దంపతులు ఉభయ దాతలుగా స్వామివారి కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయ దాతలు చల్లా దంపతులు నివాసం వద్ద నుండి స్వామి వారి పూజ సామాగ్రిని మంగళవాయిద్యాలు భాజా భజంత్రీల మధ్య ఆలయానికి చేర్చారు. ఆ సామాగ్రితో స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు. అర్చకులు పసుపులేటి శివశంకర్ శర్మ శాస్త్ర విధిన కళ్యాణ తంతును నిర్వహించారు. కళ్యాణ ఘట్టంలో అతి ముఖ్యమైన గుణజీర ధారణ కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు. మంగళసూత్ర ధారణ తలంబ్రాల ఘట్టం భక్తులను విశేషంగా ఆకర్షించింది. భక్తులకు తీర్థప్రసాదములు వితరణ చేసే స్వామివారి దర్శన భాగ్యాన్ని కలిగించారు. మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చల్లా మాల్యాద్రి యాదవ్, తెలదాల శ్రీనివాసులు, తెలదాల భాస్కర్, నీలం మాల్యాద్రి, చల్లా శ్రీనివాసులు, చల్లా యానాదయ్య, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు ఉన్నారు.

## శ్రీసీతారామస్వామి వారి ఆలయ పునర్నిర్మాణంకు నిధులు మంజూరు



**వింజమూరు, మే 31, ప్రభాతవార్త :** వింజమూరు మండలం గుండె మండల గ్రామంలోని శ్రీ సీతారామస్వామి వారి ఆలయ పునర్నిర్మాణంకు టీడీపీ శ్రీ వాణి ట్రస్టు నుండి నిధులు మంజూరు చేయబడ్డాయని ఆయల కమిటీ చైర్మన్ అంకెనపల్లి ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఆలయ పునర్నిర్మాణానికి కోటి రూపాయలు ఖర్చు అవుతుండగా అందులో 25 శాతం గ్రామస్తులు భరించాలని మిగిలిన 75% శాతం నిధులను శ్రీవాణి ట్రస్టు నుండి అందిస్తుందని ఆయన తెలిపారు. ఈ నిబంధన మేరకు గ్రామస్తులు 25 లక్షలు చెల్లిస్తామని ఈ చెల్లించిన తర్వాతనే శ్రీవాణి ట్రస్టు నుండి నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయాన్ని పునర్ నిర్మాణానికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే టీడీపీ బోర్డు మెంబర్ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరువతో నిధులు మంజూరయ్యాయి అన్నారు. మంజూరైన నిధులతో ఆలయమును గొప్పగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణంలో నూతన కళా వైభవంగా జరిగేటట్లుగా చూస్తామన్నారు. భక్తులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రాధాన్యతను ఇస్తామన్నారు.

## రమేష్‌రెడ్డి, రోటరీక్లబ్ ప్రతినిధుల సహకారం మరువలేనిది



**కావలి, మే31 ప్రభాతవార్త :** కావలి పట్టణ ఉత్తర శివారులలోని రోటరీక్లబ్ శ్మశానవాటికలో నాలుగు దహనశాలలకు శనివారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి శంకుస్థాపన చేయడం జరిగింది. అంకినపల్లి రమేష్‌రెడ్డి స్వంత నిధులతో సుమారు 40 లక్షల రూపాయలు వెచ్చించి నాలుగు దహనశాలలను రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడారు. శివుడు నెలకొనిఉండే శ్మశానం దేవాలయంతో సమానమని, శ్మశానవాటికను ఆధునీకరించడానికి ముందుకు వచ్చిన దాతను ఈ సందర్భంగా అభినందించడం జరిగిందని తెలియచేశారు. కావలి పట్టణంలో ఉత్తరంవైపున ఉన్నటువంటి స్వర్గధామం కావలి హిందువులపాలిట దేవాలయమని ఈ శ్మశానవాటికను అంకినపల్లి రమేష్‌రెడ్డి దాతృత్వంతో రోటరీక్లబ్‌వారి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలియచేశారు. ఈ సందర్భంగా రోటరీక్లబ్‌వారి అందరిని పేరుపేరునా అభినందిస్తున్నానని తెలియచేశారు. దాతలు పోతూ తీసుకుపోయేది కీర్తిమాత్రమేనని, ఎన్నికోట్లు గడించినా, ఎన్ని ఆస్తులు సంపాదించినా ఆరుఅడుగుల నేలే మనదని, మిగతాదంతాకూడా కీర్తికోసమేనని అందుకే ఈ ప్రాంత అభివృద్ధికి ముందుకు వచ్చినటువంటి రమేష్‌రెడ్డిని అభినందిస్తున్నానని తెలియచేశారు. గతంలోకూడా ఎంతోమంది దాతలు దర్శిసేవాసంస్థ, డాక్టర్ ఓబయ్య, ఈవీయస్, అభ్యుదయ సేవాసంస్థ, కనమర్లపూడి కోటేశ్వరరావు, ఇలా ఎంతోమంది దాతలు కూడా శ్మశానవాటికను అభివృద్ధిచేయడం జరిగిందన్నారు. కావలిలో బాలకృష్ణారెడ్డి ఏర్పాటుచేసినటువంటి శ్మశానవాటిక, దివంగత మాజీమంత్రి కలికి యానాదిరెడ్డిని ఖననం చేసిన పాపిరెడ్డి చెరువుపక్కన ఉన్న శ్మశానవాటిక ఇలా ఈ మూడు ప్రాంతాలను దాతలు ముందుకు వచ్చి అభివృద్ధిచేస్తే నిజంగా మన జన్మభూమికి రుణం తీర్చుకున్నట్లు అవుతుందని తెలియచేశారు. శ్మశానవాటికల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాపూరులో 93 శాతం పూర్తయిన ఫింఛన్‌ల పంపిణీ



**రాపూరు, మే31ప్రభాతవార్త :** మండలంలో ఎన్టీఆర్ భరోసా ఫింఛన్‌ల పంపిణీ 93శాతం పూర్తయినట్లు యంపీడీఓ మారెళ్ళ భవానీ తెలిపారు. మండలంలో మొత్తం 6665 ఫించన్‌లు వుండగా శనివారం ఉదయమే 6050ఫింఛన్‌ల పంపిణీ పూర్తయినట్లు తెలిపారు. మిగిలిన వారు ఫించన్ ఒక్క రోజు ముందుగా ఇస్తున్నారన్న విషయం తెలియక ఇళ్ళ వద్ద లేక పోవడంతో ఆగిపోయాయన్నారు. వారికి ఆదివారం ఫింఛన్‌లు ఇవ్వనున్నుట్లు తెలిపారు.

## శంభుని పాలెం గ్రామ పెద్దలు కాపులు సమావేశం

**అల్లూరు, మే 31, ప్రభాతవార్త:** అల్లూరు మండల పరిధి ఇసుకపల్లి పంచాయతీ శంభుని పాలెం లోని రామ మందిరం వద్ద గ్రామ పెద్దలు కాపులు శనివారం నాడు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దల్లో ఒకరైన దేవరాజు మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో జరిగిన హనుమాన్ జయంతి కార్యక్రమంలో ఆంజనేయ స్వామి గ్రామోత్సవంతో పాటు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో హిజ్రాలతో డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేయగా ఆ రాత్రి వేళ వచ్చిన వర్షానికి గ్రామ పెద్దలు. కాపులు వారి వారి ఇళ్లకు చేరుకోగా గ్రామంలోని ఆకతాయిలు హిజ్రాలతో పదినిమిషాల పాటు అశ్లీల కార్యక్రమాలతో కూడిన డాన్స్ నిర్వహించారని తెలుసుకొని వెంటనే గ్రామ పెద్దలు కాపులు ఆ డాన్స్ ప్రోగ్రామ్ ని ఆపివేయటం జరిగిందని గ్రామంలో ఆకతాయిలు చేసిన పనికి శంభుని పాలెం గ్రామ పెద్దలు కాపులు క్షమాపణ కోరుతున్నామని ఇకపై ఇటువంటి కార్యక్రమాలు మా గ్రామంలో నిర్వహించమని అధికారులకు. నాయకులకు శంభుని పాలెం గ్రామ పెద్దలు కాపులు తెలియజేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాబు. వెంకటేశ్వరరావు. సురేష్. వెంకటరమణయ్య. పెద్ద కాపులు ఆంజనేయులు. హజరత్. వాసు. శ్రీనివాసులు. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## మండలంలో 93 శాతం పింఛన్లు పంపిణీ



**కోవూరు, మే 31ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచా యతీల పరిధిలో శనివారం ఒక్కరోజే 93 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయ డం జరిగిందని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి తెలిపారు. కోవూరు మండల పరిధిలోని పడుగుపాడు, ఇనమడుగు పంచాయ తీల్లో జరుగుతున్న పింఛన్ల పంపిణీ కార్యక్రమానిన ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ చేసే సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది వారి వారి పరిధిలో కేటాయించిన పింఛన్లను వారి ఇళ్ల వద్దకు వెళ్లి పంపిణీ చేయాలన్నారు. ఆ విధంగా కాకుండా అందరినీ ఒక చోటకు రమ్మని చెప్పి పింఛన్లు పంపిణీ చేయడం ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఈ పింఛన్ల కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, టీడీపీ నేతలు మల్లారెడ్డి , శ్రీనివాసులు , అల్తాఫ్, సచివాలయ ఉద్యోగులు, తదితరులు ఉన్నారు.

## నేటి నుంచి రేషన్ సరుకులు డీలర్ ద్వారా పంపిణీ



**కోవూరు, మే 31ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం రేషన్ సరుకులను డీలర్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తికావడం జరిగిందని తహసీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ప్రతి డీలర్ ఆదివారం ఉదయం 8 గంటల కల్లా సరుకుల పంపిణీ ప్రారంభం చేయాలన్నారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 12 గంటల వరకు మధ్యాహ్నం 4 నుంచి 8 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. అదేవిధంగా వృద్ధులకు మాత్రం ఇంటి దగ్గరకు వెళ్లి ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. 15వ తేది వరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా సంబంధిత గ్రామాల డీలర్లు తగు చొరవ తీసుకోవాలన్నారు.

## గ్రంథ పఠనం చిన్నారులకు ఎంతో ఉపయోగకరం



**కోవూరు, మే 31ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి గ్రంథ పఠనం చేయడం ద్వారా వారిలో దాగి ఉన్న అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని రిటైర్డ్ ఎంపీడీవో జయరామయ్య తెలిపారు. కోవూరులోని పచ్చిపాల శంకర్ రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా చిన్నారులకు పలు నీతి కథలకు సంబంధించిన విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రంథాలయంలో మహనాయులకు సంబంధించిన చరిత్ర పుస్తకాలు ఉన్నాయని, వాటిని పూర్తిగా చదివి ఆకళింపు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ బాండాగారి వై. సురేంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పి. రంగారెడ్డి, విద్యార్థులు ఉన్నారు.

## పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు పంపిణీ



**కోవూరు, మే 31ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్థానిక పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఉన్న సమావేశ మందిరం నుంచి పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ తెలి పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పాఠశా లలకు కేటాయించిన ఈ పాఠ్య పుస్తకాలను సంబంధిత పాఠశాలలో ఉన్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులకు పంపిణీ చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల తెరిచే నాటికి ఈ పాఠ్య పుస్తకాలు విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సీఆర్ఎంటీలు, తదితరులు ఉన్నారు.

## చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, మే 31 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ పరిధిలోని వరిణి-అన్నారెడ్డిపాలెం వరకు 6.5 కిటోమీటర్ల మేర 3.50 కోట్లతో రోడ్డు నిర్మాణానికి టెండర్ల దశలో ఉన్నాయన్నారు. అదేవిధంగా కోవూరు నుంచి ఊటుకూరు వరకు 3.50 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు టెండర్ల దశలో ఉన్నాయన్నారు. వీటితో పాటు ఊటుకూరు-పల్లిపాలెం ప్రాంతంలో కోటి రూపాయల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తికావడం జరిగిందని ఆర్అండ్‌బీ డీఈ వేణుగోపాల్ తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కోవూరు ప్రధాన రహదారి రోడ్డు నిర్మాణానికి 15 కోట్లతో ప్రతి పాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎన్‌బీటీ రోడ్డు నుంచి గంగవరం గ్రామం వరకు 9 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఆర్అండ్‌బీ శాఖ పర్యవేక్షణలో జరుగుతున్న సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు దాదాపు పూర్తి కావచ్చాయన్నారు. వసతి గృహాలు పున: ప్రారంభం అయ్యేలోగా చేపట్టే పనులన్నీ నూరుశాతం పూర్తి చేయాలని ఆర్అండ్‌బీ ఏఈలకు ఇదివరకే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.

## గత పదేళ్ళుగా ఆత్మకూరులో అభివృద్ధి శూన్యం : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మే31ప్రభాతవార్త:** గత పదేళ్ళుగా ఆత్మకూరుకు గత పాలకులు చేసింది శూన్యమ న్నారు. మళ్ళీ తమ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయల అభివృద్ధి పనులు మొదల య్యాయన్నారు. గాడి తప్పిన అభివృద్ధిని పట్టా లెక్కిస్తున్నామన్నారు. సోమశిల హైలెవల్ కెనాల్ పూర్తిచేయడం విద్రోహమా. ఆత్మకూరు బైపాస్ రోడ్డును వెడల్పుల చేసి అభివృద్ధి చేయడం విద్రోహమా... ఎటువంటి సంబంధాలు లేని వీర్లగుడి పాడు గ్రామానికి రోడ్డు కం బ్రిడ్జ్ మంజూరు చేయించాలనుకోవడం విద్రోహమా , వేలకోట్లు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తిచేయడం విద్రోహమా చెప్పాలని ప్రశ్నించారు. మీకెవరికీ రాని ఆలోచనలతో ఆత్మకూ రును అభివృద్ధి చేస్తున్నామని కనీసం చూసైనా సంతృప్తి చెందాలని ప్రతిపక్షాలకు మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సూచించారు. ఎవరి బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని , ప్రజలకు తమకు ఇచ్చిన ఈ ఐదేళ్ళ కాలంలో అన్ని హామీలను సంపూర్ణంగా అమలు చేసి అభివృద్ధి చేసి చూపిస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. అనంతరం వీర్ల గుడిపాడులో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కండలేరులో 40.580 టీయంసీల నీటిమట్టం



**రాపూరు, మే31ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయం నాటికి జలాశయంలో 40.580 టీయంసీల నిటిమట్టం నమెదు అయినట్లు కండలేరు ఎఇ తిరుమలయ్య తెలిపారు. జలాశయం నుండి హెడ్ రెగ్యులేటర్ ద్వారా 2000 క్యూసెక్కులు, లో లేవల్ స్ల్యూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 20 క్యూసెక్కుల చొప్పున మొత్తం 2080 క్యూసెక్కులు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## ఉన్నతస్థితికి చేరాలంటే శ్రమించక తప్పదు : ఎమ్మెల్యే



**కావలి, మే31 ప్రభాతవార్త** యువత ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థితికి చేరాలంటే శ్రమించక తప్పదని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలియచేశారు. పట్టణం లోని ఎమ్మెస్సార్ డిగ్రీ కళా శాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్,సిడాప్ ఆధ్వర్యంలో శనివారం మెగాజాబ్‌మేళా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముం దుగా కళాశాలలోని మాగుంట సుబ్బ రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ జాబ్‌మేళాలో 22 కంపెనీలు దాదాపు 1200ల మందికి ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న లక్ష్యంతో ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నైపుణ్యాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. జీతం ఎంతఅ నేది కాకుండా ముందుగా ఉద్యోగంలో చేరాలని, ఆతర్వాత లక్ష్యాలు సాధించేందుకు తమవంతు ప్రయ త్నిం చాలని పిలుపునిచ్చారు. గత 5 సంవత్సరాలుగా విధ్వంసమైనటువంటి పరిస్థితులలో యువత నిర్వీర్యమై ఉపాధిలేక రోడ్లమీద తిరిగే పరిస్థితులు రావడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో భారీపరిశ్రమలు రానున్నాయని ఈ 5 సంవత్సరాలలో 20 లక్షలమంది విద్యార్థులకు ఉద్యోగాలు ఇవ్వాలనే ధృఢసంకల్పంతో యువనాయకుడు నారా లోకేష్ కృషిచేస్తూ ఎన్నో పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువస్తున్నారని తెలియచేశారు. ఎమ్మెస్సార్ డిగ్రీకళాశాల యాజమాన్యం ప్రతి సంవత్సరం ప్రత్యేకంగా శ్రద్ధపెట్టి వారి విద్యార్థులకు జాబ్ మేళా ద్వారా కొన్ని వందలమందికి ఉద్యోగకల్పన చేస్తున్నారని తెలియచేశారు. ఈ జాబ్‌మేళా నిర్వహించిన ఎమ్మెస్సార్ డిగ్రీకళాశాలవారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలియచేశారు. మీ కుటుంబం గర్వంగా తలెత్తుకుని తిరిగేవిధంగా ఉండాలంటే కష్టపడక తప్పదని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే అదృష్టం మీవశం అవుతుందని తెలియచేశారు. ఈ వయసులోనే ఎవరైతే సాధన చేసుకుంటారో, ఎవరైతే క్రమశిక్షణను అలవర్చుకుంటారో, ఎవరైతే మోటివేట్ చేసుకుని తమ జీవితానికి బాటలు వేసుకుంటారో వారే ముందుకు పోగలరని తెలియచేశారు. మీరు గమ్యం వెతుక్కోవాలి, మీ గమ్యం పర్‌ఫెక్ట్‌గా ఉండాలన్నారు. మీరు వేసుకునే దారి సక్రమంగా ఉంటే మీ జీవితం కూడా సక్రమంగా ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిసంస్థ అధికారి అబ్దుల్ ఖయ్యూం, సిడాప్ జెడియం హైమావతిలు మాట్లాడారు. ఈ జాబ్‌మేళాకు సుమారుగా 761 మంది నిరుద్యోగులు వివిధ కంపెనీల యందు పాల్గొనడం జరిగిందని వీరిలో మంచి ప్రతిభ కనపర్చిన 289 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపిక కాబడిన నిరుద్యోగులకు ఆయా కంపెనీ ప్రతినిధులద్వారా నియామక ఉత్తర్వులు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, కళాశాల ప్రిన్సిపాల్ ఉమ, మున్సిపల్ కమీషనర్ శ్రావణ్‌కుమార్, కళాశాల సిబ్బంది, నిరుద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## ఖైదీలు నేరప్రవృత్తికి దూరంగా ఉండాలి



**కావలిరూరల్, మే31 ప్రభాతవార్త** ఖైదీలు చెడు ప్రభావాలను విడిచి నేరప్రవృత్తికి దూరంగా ఉండాలని కావలి అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హ తెలియచేశారు. కావలి సబ్‌జైల్‌లో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సును కావలి మండల లోక్ అదాలత్ ఆధ్వర్యంలో నిర్వహించడంజరిగింది. ఈ న్యాయవిజ్ఞాన సదస్సుకు అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రమ్‌సిన్హ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అక్కడ ఉన్న ఖైదీలకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు కొన్ని చట్టాల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఖైదీలు నేరప్రవృత్తికి దూరంగా ఉండి మంచిగా మెలగాలని తెలియచేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ఉపాధి అవకాశాలను ఉపయోగించుకుని సమాజంలో గౌరవంగా జీవితం గడపాలని తెలియచేశారు. లీగల్ ఎయిడెడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, మెంబర్ ఎం.మాల కొండారెడ్డి, జైలు సూపరిండెంట్ టివి చిన్నసుబ్బయ్య, జైలుసిబ్బంది, లోక్‌అదాలత్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఒక్కరోజు ముందే పెన్షన్ పంపిణీ చేసిన ఘతన

## కూటమి ప్రభుత్వానిదే



**బుచ్చి మే 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని నాలుగో వార్డు రెయిన్ బో స్కూల్ దగ్గర పెన్షన్ లబ్దిదారులకు మున్సిఫల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, సీనియర్ నాయకులు ఎంవి శేషయ్య, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్ ,పంచాయితీ సెక్రటరీ కృపాకర్,వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్, మహిళా పోలీస్ పరిమళ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మాట్లాడుతు జూన్ 1 వ తేది ఆదివారం కావడంతో ఒక్క రోజు ముందే మే 31వ తేది పెన్షన్ పంపీణి చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఆమె ప్రశంసించారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో నగర పంచాయితీలోని వార్డులలో పెన్షన్ పంపీణి చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులున్నారు.

## భారీగా టిడిపిలో చేరిక



**వెంకటాచలం, మే31, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అనికేపల్లి పంచాయతి ఐసిపినేత కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ శీనమ్మ,ఎంపిటిసి మేకల రమణమ్మ,సుమతి,12మంది వార్డు సభ్యులు భారీగా దాదాపు300మంది కార్యకర్తలతో కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి తీర్ధం పుచ్చుకున్నాడు. అనంతరం సోమిరెడ్డి మాట్లాడుతు 2009లో ప్రదీప్‌కుమార్‌రెడ్డి టిడిపికి పనిచేయడం జరిగిందని మళ్ళి స్వంత గూటికి తమ్ముడు రావడం సంతోషంగ వుందని సోమిరెడ్డి తెలిపాడు. గొలగమూడి రోడ్ వద్దనుంచి అనికేపల్లి గ్రామం వరకు సోమిరెడ్డికి గుర్రాలమీద స్వాగతం పలుకుతు అనికేపల్లి గ్రామంలోకి తీసుకొచ్చారు. బాణాసంచ,మేళ,తాళాల నడుమ అత్యంత వైభవంగ ప్రదీప్‌కుమార్‌రెడ్డి పార్టీలో చేరాడు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభివృద్ధికి కృషిచేసి పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తామని తెలిపారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, మే 31ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో శనివారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రదాన అర్చకులు నాగరాజా చార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## బిఎంఆర్ ట్రస్ట్‌చే క్రీడాసమదుస్తులు పంపిణి



**కావలిరూరల్, మే31 ప్రభాతవార్త** జవహర్‌భారతి కళాశాలలోని డాక్టర్ డిఆర్ క్రీడాప్రాంగణంనందు మే1వ తేదీనుంచి మే 31వ తేదీవరకు డిస్ట్రిక్‌స్పోర్ట్స్ అథారిటి ఆదేశాలమేరకు సమ్మర్‌కోచింగ్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపునందు వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్, టెన్నిస్, బాస్కెట్‌బాల్ నందు శిక్షణనివ్వడం జరిగింది. శనివారం జరిగిన ముగింపు కార్యక్రమానికి క్రీడాకారులకు బిఎంఆర్ ట్రస్ట్‌చే రాజ్యసభసభ్యులు, కావలి మాజీ శాసనసభ్యులు బీదమస్తాన్‌రావు టీషర్ట్‌లను స్పాన్సర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలనుండి ఈ యొక్క సమ్మర్‌క్యాంపు నిర్వహించినందుకు పర్మిషన్ ఇచ్చినటువంటి కళాశాల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డికి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యంనాయుడుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతిరోజూ పిల్లలకు గేమ్స్‌నందు తర్ఫీదు ఇవ్వడం, వారికి మెళుకువలను నేర్పించడం, ప్రతిరోజూ పౌష్టికాహారం ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ ఈసీ మెంబర్ మన్నేపల్లి వెంకటేశ్వర్లు, ఫిజికల్ డైరక్టర్స్, కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడు



**కోవూరు మే 31 ప్రభాతవార్త** భారతదేశంలోనే వెన్నుపోటుకు ఆధ్యుడు చంద్రబాబు నాయుడునని వైసిపి లీగల్ సెల్ కమిటీ న్యాయవాదులు పేర్కొన్నారు. కోవూరు లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అలవికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఒక్క హామీని కూడా నెరవేర్చక ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు ఎన్నో ఉపయోగపడే కార్యక్రమాలు చేయడమే కాకుండా వారి ఖాతాలో నేరుగా నిధులు జమ చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ప్రస్తుత ఈ కూటమి ప్రభుత్వ పాలనలో దాచుకోవడం దోచుకోవడమే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. మహిళకు ఫ్రీ బస్సు అన్నారు. తల్లికి వందనం అన్నారు. ఆడబిడ్డలకు 18000 అన్నారు నిరుద్యో గులకు నిరుద్యోగ భృతి అన్నా రు రైతులకు అన్నదాత సుఖీభవ అన్నారు. ఒక్కటి కూడా నీటికి అమ లు చేసిన దాఖలు లేవన్నారు పిల్లని చ్చిన మామకే వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు మహానాడులో వరగబె ట్టింది ఏమీ లేదన్నారు. కేవలం రాష్ట్రంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అధికారులపై లేనిపోని అబద్ధపు కేసులు పెట్టి వారిని జైల్లో పెట్టడమే తప్ప ఒక్కటి కూడా మంచి కార్యక్ర మం లేదన్నారు జిల్లా పార్టీ అధ్యక్షు డు కాకాణిగోవర్ధన్‌రెడ్డి పై తప్పుడు కేసులు బనాయించి ఆయనను జైలుకు పంపారని ఆయన జైలు నుంచి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో ప్రకృతి పనులను తమ ఇస్తాను సారంగా దోచుకోవడమే పరమావ ధిగా నాయకులు శాసనసభ్యులు మంత్రులు పెట్టుకున్నారన్నారు సంవత్సర కాలంలోనే ఈ ప్రభుత్వంపై ప్రజలకు పూర్తిగా విరక్తి పుట్టిందన్నారు మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పీఠం ఎక్కడం ఖాయమని ఈ సంద ర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ లీగల్సన్ న్యాయవాదులు జి.శ్యామాచార్యులు బి చెంచు రెడ్డి మల్లికార్జునరావు బి బాలకృష్ణ మండల వైసీపీ అధ్యక్షుడు అత్తిపల్లి అనుప రెడ్డి పట్టణ పార్టీ అధ్యక్షుడు శివుని నరసింహులు రెడ్డి వైసీపీ కార్యాలయం ఇన్‌ఛార్జీ కవరగిరి ప్రసాద్ నేతలు భాస్కర్ సుధీర్ తదితరులు ఉన్నారు

## వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



**కోవూరు, మే 31 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4వ తేది ఉదయం 9 గంటలకు కోవూరు నియోజకవ ర్గం లోని కోవూరు మండలంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో శనివారం వెన్నుపోటు దినంకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి కోవూరు నియోజకవర్గ పరిధిలోని వైసీపీ సీనియర్ నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, యువనాయకులు రజిత్‌కు మార్‌రెడ్డి,జొన్నవాడ దేవస్థాన చైర్మన్ ఎం. శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, సర్పంచ్‌లు డి. ప్రమీలమ్మ, లక్ష్మీకుమారి, జిల్లా వైసీపీ కార్యదర్శి ఎన్. సుబ్బారెడ్డి, నేతలు ఎన్. హరిప్రసాద్‌రెడ్డి, వై. మీరారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, జుబేర్ బాషా, సతీష్‌రెడ్డి, నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## నాన్నపై పెట్టిన కేసుల దర్యాప్తు సిబిఐకి అప్పగించాలి

## - కాకాణి పూజిత



**నెల్లూరు కలెక్టరేట్, మే 31, ప్రభాతవార్త** నాన్న తప్పు చేయలేదు.. నాన్నపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జిల్లా మేజిస్ట్రేట్ స్పందించి, త్వరితగతిన చర్యలు చేపట్టాలి భారీగా తరలి వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో నిండిన కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం. కాకాణి కుటుంబానికి అండగా నిలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరేట్ నందు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసులపై జిల్లా అధికారులకు జిల్లా పరిషత్ చైర్మన్, శాసన మండలి సభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జీలు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలతో కలిసి వెళ్లి వినతి పత్రం అందజేసిన కాకాణి పూజిత. నాన్నపై పెట్టిన కేసుల దర్యాప్తులో మాకు అనుమానాలు ఉన్నాయి. నాన్న పై పెట్టిన కేసులను నిష్పక్షపాతంగా దర్యాప్తు జరపాలి. వాస్తవాలకు భిన్నంగా ప్రచారం చేస్తున్నారు. మా వైపు న్యాయం ఉంది, ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే సిబిఐ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. మా నాన్న తప్పు చేయలేదని మాతో పాటు, ప్రజలు కూడా గట్టిగా నమ్ముతున్నారు. అధికారులు మా నాన్న పై పెట్టిన కేసుల విషయంలో తొందరగా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేస్తారని భావిస్తున్నాం. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తర్వాత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గోవర్ధన్ రెడ్డి ఈ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాల పట్ల ప్రజలతో కలిసి పోరాటం చేసిన వ్యక్తి గొంతు నొక్కాలని పాత కేసులతో అక్రమ అరెస్టు చేశారు. తప్పు జరగలేదని నివేదిక ఇచ్చిన అధికారి చేతే కేసు పెట్టించారు. రాబోవు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎవర్నీ ఉపేక్షించేది లేదు. ఎమ్మెల్సీ మేరిగ మురళి మాట్లాడుతూపోరాట పటిమ గల నాయకుడు గోవర్ధన్ రెడ్డి కుమార్తె నేడు ధైర్యంగా న్యాయపోరాటం చేయడం అభినందనీయం. ధైర్యవంతుడైన నాయకుడికి ధైర్యవంతురాలైన కుమార్తె పుట్టింది కూటమి ప్రభుత్వం నిరాధారమైన కేసులు పెట్టి గోవర్ధన్ రెడ్డిని జైలుకు పంపారు. కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు. న్యాయ పోరాటంచేస్తాం, ప్రజాకోర్టులో తేల్చుకుంటామన్నారు.

## శ్రీగోపాల కృష్ణయ్య స్కూల్‌లో విద్యాసదస్సు



**బుచ్చి మే 31 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో శనివారం పాఠశాలలో కొత్తగా చేరే విద్యార్థుల తల్లి దండ్రులతో సమావేశం నిర్వహిం చారు. కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్‌మాట్లాడుతు తల్లిదండ్రులు తమ బిడ్డలను ఒక్క పాఠశాలలో చేర్చే టప్పుడుఆ పాఠశాదల గురించి వసతులు గురించి తెలుసుకోవాలని దాని కోసమే విద్యాసదస్సులు నిర్వహించడం జరిగిందని అన్నారు. విద్యార్థి ప్రగతికి పునాది ప్రాథమిక విద్య అని అలాంటి ప్రాథమిక విద్యకు చిరునామా శ్రీగోపాలకృష్ణయ్య సూక్ అని కరస్పాడెంట్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివి ఇంటర్మీడియట్‌లో అత్యున్నత మార్కులు సాదించిన పి.త్రిషిత మరియు ఎన్ఎంఎంఎస్ జాతీయ మెరిట్ స్కాలర్షిప్ పోటోలలో గోపాలకృష్ణయ్య పాఠశాలలో చదివి విజయం సాదించిన ఇద్దరు చిన్నారులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఫ్రిన్సిఫల్ సురేక, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్ హైస్కూల్ లో రాత్రింబవళ్ళు కొనసాగుతున్న

## ఆధునీకరణ పనులు



**నెల్లూరు, మే31, ప్రభాతవార్త-వైద్యం** పనులను పరిశీలించిన మంత్రి నారాయణపనుల్లో మరింత వేగం పెంచాలని ఆదేశం ప్లే ఎక్విప్ మెంట్ వివరాలు అడిగి తెలుసుకొన్న మంత్రి ప్లే క్లాస్ లో చిన్నారులకోసం ఏర్పాటు చేసిన బల్లలు ,కుర్చీలను పరిశీలించిన మంత్రిమంత్రి నారాయణ కామెంట్‌వీఆర్ హైస్కూల్ ని దేశంలోనే మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దబోతున్నాము 120 ఏళ్ల చరిత్ర ఉన్న స్కూల్ ని గత ప్రభుత్వం మూసేసింది. మా ప్రభుత్వం పునః ప్రారంభించబోతోంది. విద్యాశాఖ నుంచి అనుమతులు కూడా వచ్చేసాయి. నిరుపేద విద్యార్థుల కోసం ఈ స్కూల్ ని సిద్ధం చేస్తున్నాము . Dsr కంపెనీ ,ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,లెగసీ కాంట్రాక్టర్లు కూడా కొన్ని స్కూల్స్ దత్తత తీసుకొంటారు. P4 ద్వారా పేదల జీవితాల్లో సమూలమైన మార్పులు తెస్తాము రూరల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కూడా కృషి చేస్తా ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్ ,జాయింట్ కలెక్టర్ కార్తీక్ ,నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ,క్లస్టర్ ఇంచార్జిలు ,టీడీపీ నేతలు పాల్గొన్నారు

## సర్వేపల్లిలో రూ.121 కోట్లతో 685 అభివృద్ధి పనులు

- ఏడాది పాలనలో అద్భుతాలు
- వృద్ధిరేటులో జాతీయ స్థాయిలో ఏపీకి రెండో స్థానం
- జూన్ లో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆగస్టులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు
- ఒక్కో హామీని అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం
- సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



**ముత్తుకూరు, మే 31, ప్రభాతవార్త** ఏడాది కూటమి పాలనలో సర్వేపల్లిలో రూ. 121 కోట్లతో 685 అభివృద్ధి పనులు చేసామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ముత్తుకూరు మండలం పిడతాపోలూరు, ముసునూరు వారిపాళెంలో పింఛన్ల పంపిణీ సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొని సర్వేపల్లిలో 38497 మంది ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12 నుంచి వితంతువులకు మరో 2 వేలు కొత్త పింఛన్లు అందబోతున్నాయన్నారు. ప్రతి నెలా ఒక్క సర్వేపల్లిలోనే రూ.16.64 కోట్లు పింఛన్ల రూపంలో పంపిణీ జరుగుతోందని తెలిపారు. జిల్లాలో 3 లక్షల 2 వేల 608 మందికి ప్రతి నెలా 131.51 కోట్లు పింఛన్ రూపంలో అందుతోందని అన్నారు. పింఛన్ రూ.4 వేలలో రూ.2830 పెంచిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని కొనియాడారు. సామాజిక పింఛన్ పథకం ఎన్టీఆర్ సృష్టే అని తెలిపారు. టీడీపీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. జూన్ లోనే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కార్యక్రమాల అమలును ప్రారంభించబోతున్నారని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ప్రతి రైతుకు కేంద్ర నిధులు(రూ.6 వేలు)తో కలిపి రూ.20 వేలు అందించబోతున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డ రూ.15 వేలు అందుకోనున్నారని తెలిపారు. ఆగస్టు 15న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం అమలుకానుంది వైసీపీ పాలనలో జగన్ రెడ్డి వ్యవసాయ, ఇరిగేషన్, ఆర్‌బి శాఖలను మూసేసి బటన్ నొక్కుడు పేరుతో హడావుడి చేశారని, అంతిమంగా రాష్ట్రంతో పాటు ప్రజలు కూడా నష్టపోయారన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం గాడిన పడుతోందన్నారు. తమిళనాడు తర్వాత ఏపీ జాతీయ స్థాయిలో అత్యధిక వృద్ధి రేటు సాధించడం చంద్రబాబు నాయుడు అనుభవంతోనే సాధ్యమైందన్నారు. నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రం అద్భుత ఫలితాలతో ముందుకు సాగుతోందన్నారు. వైసీపీ పాలనలో సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు నరకం చూశారు. ఈ రోజు ఎవరి ఆస్తులు వారు అనుభవించుకుంటూ ప్రశాంతంగా, స్వేచ్ఛగా జీవనం సాగిస్తున్నారన్నారు. ప్రజలకు ఎక్కడ ఇబ్బంది ఎదురైనా సహించే ప్రసక్తే లేదన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నీల మల్లికార్జున యాదవ్ దండు శ్రీనివాసులు ముసునూరు వారి పాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు ముసునూరు రామ్మోహన్ రెడ్డి, పిడతపోలూరు సాగునీటి అధ్యక్షులు సన్నా రెడ్డి సురేష్ రెడ్డి ఈపూరు కస్తూరి రెడ్డి, ఈపూరు మునిరెడ్డి ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, కృష్ణపట్నం టిడిపి నాయకులు రాగల శివకృష్ణ, అక్కయ్యగారు ఏడుకొండలు, బులిగర్ల శ్రీనివాసులు, గోనెల సిద్దయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్దఎత్తున పెన్షన్లు

### దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



సంగం మే 31 ప్రభాతవార్త భారతదేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా వేల కోట్ల రూపాయాలు పింఛన్లు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ,పేదల సంక్షేమం పట్ల ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం సంగం మండలం వీర్ల గుడిపాడు గ్రామంలో పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి ఆనంరామనారాయణరెడ్డి పంపీణిచేశారు. గ్రామంలో లబ్దిదారుల ఇంటికి ఎళ్ళి పింఛన్లు పంపీణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతు పింఛన్లు పంపీణి పట్ల పేదల సంతృప్తి వ్యక్తం చేస్తు ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం పట్ల పూర్తి నమ్మకం, ప్రగాఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వృద్దులకు 4 వేలు, వికలాంగులకు 6 వేలు, కిడ్ని ఇతర వ్యాధి గ్రస్తులకు 10 వేలు మంచానికి పరిమి తమైన వారికి 15 వేలు అత్యధిక మొత్తంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు అందించి ఆ కుటుంబాలకు సిఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారని మంత్రి ప్రశంసించారు. జూన్ 12 నుండి రాష్ట్ర వ్యాప్తంగా నూతన పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ఆనం వెల్లడించారు. రాష్ట్రంలో 74,600, జిల్లాలో 3492, నియోజకవర్గంలో 480 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్దితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయన అపార అనుభవంతో పరిపాలన దక్షతతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతు పేదల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు, ప్రతి నెల సుమారు 68.50లక్షల మందికి పెన్షన్లు క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరు గిరినాయుడు, కాటంరెడ్డి రవీంద్రరెడ్డి తహసిల్దారుసోమ్లానాయక్, సంగం మండల పార్టీ అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, సీనియర్‌నాయకులు గుండ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్, ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి,పట్టాభి ,తలు పూరుపాడు బాబు, వేణుబాలు, వీర్లగుడిపాడు నాయకులు మండలంలోని పలువురు టిడిపినాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల జ్ఞాపకార్థం టిడ్కోచైర్మన్ వేములపాటి

## సేవా కార్యక్రమాలు



**నెల్లూరు,మే31 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి,రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ తల్లిదండ్రులు వేములపాటి అనంతరామయ్య, కామేశ్వరిల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నగరంలోని స్థానిక గాంధీ బొమ్మ సెంటర్‌లో సేవా కార్యక్రమానలు నిర్వహించారు. ఇందులో భాగంగా పేదలకు,పురప్రజలకు ఆ పార్టీ నాయకులుఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతు రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ తండ్రి వేములపాటి అనంత రామయ్య ట్రేడ్ యూనియన్ నాయకునిగా , దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పేదల పక్షాన ఉచితంగా వాదించిని అడ్వకేట్‌గా , శాంతి కాముకునిగా, దేశ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్న మేదావిగా జిల్లా వాసులకు రుపరిచితులేనన్నారు. నేడు వారివివాహ దినత్సోవం సందర్భంగా అజయ్ కుమార్ సూచనల మేరకు అన్నదానం నిర్వహించటం జరిగిందన్నారు. అజయ్ కుమార్ వారి తల్లిదండ్రుల బాటలో పయనిస్తూ, జనసేన పార్టీలో ఓ నిబదత్త కలిగిన కార్యకర్తగా ఉంటూ , అంచలంచలుగా ఎదుగుతూ తోలుత పార్టీ జాతీయ మీడియా ప్రతినిధిగా, అనంతరం క్రమశిక్షణా కమిటి అధ్యక్షునిగా, పార్టీ జిల్లా ఇన్‌చార్జ్‌గా కృషిచేస్తున్నారన్నారు. వారి కఠోర శ్రమను గుర్తించిన అధినాయకత్వం కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర టిడ్కో చైర్మన్ పదవిని ఇచ్చి సత్కరించటం జరిగిందన్నారు. వేములపాటి అడుగుజాడల్లో జిల్లాల్లో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందనటంలో సందేహం లేదని కొనియాడారు. అంత ప్రజా దరణ పొందిన వేములపాటి సేవా కార్యక్రమాలను నిర్వహించటం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనెమల్లిఖార్జున యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి,జిల్లా కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, అడ్వకేట్ శ్రీరాం, రూరల్ నాయకులు పావుజెన్నిచంద్రశేఖర్‌రెడ్డి, సీనియర్ నాయులు ఏటూరి రవికుమార్, అధికారప్రతినిధి కారంపూడి కృష్ణారెడ్డి,నాయకులు సుదామాధవ్, రిషియాదవ్, మనోజ్, శ్రీకాంత్, ప్రశాంత్‌గౌడ్,కరీం, హేమచంద్ర, గుర్రం కిషోర్‌బాబు, హరిరెడ్డి, గురవయ్య, కస్తూరి, పవన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో మహిళా మృతదేహం



**సంగం మే 31 ప్రభాతవార్త** సంగం మండలం కనిగిరి రిజర్వాయర్ ప్రధాన కాలువలో గుర్తు తెలియని మహిళా మృతదేహాన్ని కనుగున్నారు. పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సమాచారం అందుకున్న ఇన్‌చార్జి ఎస్ఐ సైదులు సంఘటనా స్దలాన్ని చేరుకొని కాలువలో ఉన్న మృతదేహాన్ని బయటకు తీయించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.